వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి

శామీర్‌పేట, ఆగస్టు 28, ప్రభాతవార్త :శామీర్‌పేట పెద్ద చెరువును మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి సందర్శించి వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. గురువారం శామీర్‌పేట పెద్ద చెరువు ప్రాంగణంలో వినాయకుల నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆయన సందర్శించి పరిశీలించారు. చెరువుకు వినాయకుల నిమజ్జనం కోసం వచ్చే సమయంలో భక్తులు, నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా ఉండి నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగ జరిగేలా చూడాలని డిసిపి కోటిరెడ్డి సూచించారు. ఈ దీనిలో పేట్‌బషీరాబాద్ ఎసిపి బాలగంగిరెడ్డి, శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఎంఎన్‌ఆర్ జ్యోతి, పలువురు పోలీసు అధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ నుంచి సభ్యులు నూనెముంతల రవీందర్‌గౌడ్, పలువురు సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు కలెక్టర్ మెమో

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 28, ప్రభాతవార్త ః విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందున జిల్లా సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.ఆనంద్ కు మెమో జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.గురువారం వికారాబాద్ జిల్లా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పని చేస్తున్న 9 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ను కలెక్టర్ అ నుమతి లేకుండా ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా బదిలీ చేయడం జరిగిందని, సిబ్బంది అందుబాటులో లేనందున పరిపాలన ప నులకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆటంకం ఏర్పడినందున మెమో జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయమై డాక్టర్ ఆనంద్ ఒక్క రోజులో నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

ప్రమాదంఉన్న చెరువుల వద్దకు ప్రజలు వెళ్ళొద్దు

సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్, శ్రీనివాస్

మొయినాబాద్, అగస్టు 28, ప్రభాతవార్త : ప్రమాదాలు ఉన్న చెరువులు కుంటల వద్దకు ప్రజలు వెల్లకూడదని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ చిల్కూర్ పెద్దచెరువును అధికారులతో కలిసి పరశీలించారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిండు కుండాలా మారిన చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెల్లోద్దని అన్నారు, కురుస్తున్న వర్షాలతో ప్రమాదంగా ఉన్న నీళ్ళు గుంతలు చెరువులు కుంటలు వాగుల వద్దకు వెల్లకూడదన్నారు, గురువారము రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలీటీలోని చిల్కూర్ చెరువును పూర్తిగా ఆయన పారుతున్న కాలువతో పాటు ఆ నీరు గండిపేట చేరువులో ఏ ప్రదేశములు కలుస్తుందో అక్కడి వరకు అధికారులతో నడుచుకుంటు వెల్లి పరశీలించారు, ఈ సందర్భంగా అధికారులు, ఎమ్మార్వో గౌతమ్ కుమార్, ఇరిగేషన్, డిఈ,పరమేశ్వర్ చారి, పంచాయితీరాజ్ డీఈ, ఎఈ,లు, రెవెన్యూ ఆర్ఐ రాజేశ్వర్ తధితరులు పాల్గొన్నారు, వారందరికి అదనపు కలెక్టర్ ఆదేశాలు జారిచేశారు, పెద్దచెరువులు అలుగులు పారుతుండగా, అవగాహన లేకుండా పిల్లలతో దాటడం ప్రమాదమని, అధికారులు ఎక్కడికక్కడ ప్రజలకు సందేశం ఇవ్వాలని తెలిపారు, చెరువు అలుగు నీరు పోయిన తరువాత, అక్కడ మరమ్మత్తులు చేసి, వాటిని పూర్తిగా కాలువ తీసి పైపుల ద్వార నీరు చెరువులో పడే విధంగా చర్యలు చేపడుతామని, ఇంటి ముందు నుండి కాలనీల్లో ప్రవహిస్తున్న నీరు, ను చూసి, అండర్‌డ్రైన్ పైపులు వేయాలని దానికి సంబందించిన ఎస్టిమేట్ వేసి పంపాలని మున్సిపాల్ కమిషనర్ ఖాజామోహినోద్దిన్‌కు ఇరిగేషన్ డీఈకి తెలిపారు, ఈ కార్యాక్రమంలో మండల తహసీల్దార్ గౌతమ్ కుమార్, వెంకటేష్, గ్రామస్థులు పాల్గొన్నారు,

గ్రామస్తులు మాట్లాడుతూ....

చెరువు 69 ఎకరాలు ఉందని, ఇంత పెద్ద చెరువులకు మొయినాబాద్ టౌన్ నుండి వరుద వస్తుందని, చెరువుకు గతంలో మూడు భాగాలుగా తూములు ఉండి అందులో నుండి ఎక్కువ నీరు పోయేదని, వాటిని పూడ్చి వెంచర్‌లను, లే అవుట్‌లను, చేసారని, వాటిని మూసివేయడంతో నీరు రోడ్డు పై నుండి పూర్తిగా ఇళ్లలోకి వచ్చిందన్నారు, అక్రమంగా జీవో 111 కు విరుద్ధంగా ఇష్టానుసారంగా ప్రహరీలను, పెద్ద పెద్ద భవనాలను నిర్మిస్తున్నారని, వాటివల్లనే రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అదనపు కలెక్టర్‌కు తెలిపారు, వాటిపై చర్యలు చేపడితేనే గ్రామ ప్రజలకు సురక్షితమని తెలిపారు, కచ్చితంగా వాటి పై చర్యలు తీసుకుంటామని, గ్రామస్తులకు, అదనపు కలెక్టర్ బదులు ఇచ్చారు,

కొడంగల్‌లో 28.6 మిల్లీమీటర్ల వర్షపాతం

కొడంగల్ రూరల్, ఆగస్టు 28 (ప్రభాతవార్తః భారీ వర్షాల నేపథ్యంలో కొడంగల్‌లో 28.6 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదైందని తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దన్నారు. వాగులు, కుంటలు, చెరువుల్లో వరద నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో ఎవరూ వెళ్లరాదని సూచించారు.

కోట్‌పల్లి వాగులో గల్లంతైన వ్యక్తి,

గజ ఈతగాళ్లతో ముమ్మరంగా గాలింపు చర్యలు,

ఘటన స్థాలాని పరిశీలించిన ధారూర్ సిఐ రాఘురాం,

కోట్‌పల్లి,ఆగస్టు 28, ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల కేంద్రంలో బుధవారం నాడు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో కోట్‌పల్లి మండలానికి చెందిన చాకలి సంగమేశ్వర్, వయస్సు 35, ఇంటి నుంచి వెళ్ళి వాగులో గల్లంతయ్యారని భార్య చాకలి లక్ష్మి స్థానిక పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసింది. ఇద్దరు చిన్నారుల తండ్రి అయిన సంగమేశ్వర్ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకోని గురువారం నాడు దర్యాప్తు ప్రారంభించారు. స్థానికులు, గజ ఈతగాళ్ల రెస్క్యూ, మరియు పోలీసులు బృందాలు కలిసికుంటలల్లో, చెరువుల్లో గాలింపు చర్యలు చేపడుతున్నారు. పోలీసులు రక్షణగా లైఫ్‌జాకేట్ వేసుకోని బోటులలో ఉదయం నుంచి సాయంత్రం వరకు చెరువులో ముమ్మరంగా చర్యలు చేపట్టారు కానీ గల్లంతైన వ్యక్తి మాత్రం అచూకి లభించలేదని రేపు కుడా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై శైలజపేర్కొన్నారు, ఘటన స్థాలాని పరిశీలించిన ధారూర్ సిఐ, రాఘురాం,ఎస్సై శైలజ,వాగులో గల్లంతైన వ్యక్తి గురించి స్థానికులను అడిగి తెలుసుకొని ఘటన స్థాలాని గురువారం నాడు పరిశీలించారు. జిల్లాలో ఎడాతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు వస్తాయని ఎవరు కుడా వాగులు దాటవద్దని ప్రజలందరు జాగ్రత్తగా ఉండలన్నారు. గల్లంతైన వ్యక్తి కోసం చెరువులో ముమ్మరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని వారు పేర్కొన్నారు, అయన వెంట స్థానిక ఎస్సై శైలజ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

తింసాన్‌పల్లిలో రక్త మైసమ్మ విగ్రహం ధ్వంసం

పెద్దేముల్, ఆగస్టు 28, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలం తింసాన్‌పల్లి గ్రామ సమీపంలో ఉన్న రక్తమైసమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసంచేశారు. అయితే అమ్మవారి విగ్రహాన్ని కావలసి కొందరు ధ్వంసం చేశారా లేదా ఏదైన గుప్త నిధుల కోసం చేశారా అని పలువురు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని ఎస్ఐ వేణుకుమార్ సిబ్బందితో చేరుకొని దర్యాప్తు చేపట్టారు.గత ఐదారు నెలల క్రితం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ శివారులోని మంబాపూర్ చెరువు కట్టపై ఉన్న కట్ట మైసమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియనివ్యక్తులు అపహరించారు. అమ్మవారి విగ్రహాన్ని ఎవరు అపహరించారో ఎందుకు అపహరించారో ఇంతవరకు తెలియలేదు. ఇలా వరుస సంఘటనలు జరుగుతుండటంతో ఆయాగ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రతిగ్రామంలో సిసి కేమేరాలు ఏర్పాటు చేసినట్లయితే కొంతవరకుఇలాంటిసంఘటనలుఅరికట్టవచ్చని అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. ఆయా గ్రామాలలో సీసీ కేమేరాలు ఏర్పాటు చేసిన అవి పనిచేయడంలేదని పలువురు చెబుతున్నారు. ప్రతినిత్యంఆయా గ్రామాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని, అవసరమైనచోట పోలీస్ పికెట్‌లు ఏర్పాలు చేయాలని పలువురు కోరుతున్నారు.

పాఠశాల నిర్వహణలో చిత్తశుద్ధితో పని చేయాలి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 28, ప్రభాతవార్త ః పాఠశాలల నిర్వహణలో అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులతో పాఠశాలల్లో నోట్, వర్క్, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీ, ఉపాధ్యాయ, విద్యార్థుల ముఖ హాజరు, అపార్ ఐడి, ఎఫ్ఎల్ఎన్, పాఠశాలల సందర్శన తదితర అంశాల ఽ ఆన్లైన్ లో పొందుపరిచిన వివరాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలకు తీసుకోవలసిన మెళుకువలు గుర్తించాలన్నారు. నమాజాన్నిమార్చాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ మరమ్మత్తు ప నులు చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చిన్న చిన్న సమస్యల ఽ అధిగమిస్తూ విద్యార్థుల బోధన పట్ల మనసుపెట్టి పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ కారణాలతో కాలయాపన చేయకుండా విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు. ఎఫ్ఎల్ఎన్ విధానాన్ని సక్రమంగా నిర్వహించాలని, తెలుగు, ఇంగ్లీషు, మ్యాథ్స్ సబ్జెక్టులపై విద్యార్థులకు పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల విద్యాధికారులు పాఠశాలల ఽ తప్పనిసరిగా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.విధి నిర్వహణలో భాగంగా చేస్తున్న కార్యక్రమాల ఽ ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ముఖ హాజరు ఽ తప్పని సరిగా పాటించాలని, ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఽ పూర్తి చేయాలని ఆయన సూచించారు. సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి లు పాల్గొన్నారు.

యూరియా దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్, ఆగష్టు 28, ప్రభాతవార్త ః యూరియా దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో జిల్లాలో యూరియా లభ్యత, నానో యూరియా వాడకం, చెక్ పోస్ట్ ల ఏర్పాటు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూరియా బ్లాక్ మార్కెట్ కాకుండా జాగ్రత్త తీసుకోవాలని, యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదనే భరోసా ఇవ్వాలన్నారు. రైతులకు యూరియా లభ్యతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉంచాలనిఅధికారులకుసూచించారు.జిల్లాలో ఇప్పట వరకు 20124 మెట్రిక్ ట న్నుల యురియా సరఫరా చేయడం జరిగిందని,వారం రోజుల్లోగా జిల్లాకు అదనంగా 640 మెట్రిక్ ట న్నుల యూరియా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మండల సొసైటీల్లో 184 మెట్రిక్ ట న్నుల యూరియా అందుబాటులో ఉందని అదేవిధంగా ప్రైవేటు డీలర్ల వద్ద 596 బట్టి ట న్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ సొసైటీ లకు 100 మెట్రిక్ టన్నుల యూరియా ను తరలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు యూరియా విక్రయ కేంద్రాల వద్ద ఉంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైతులకు యూరియా అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా నుండి యూరియా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టుల ఽ నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పోలీస్, రెవె న్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి యూరియా ఇతర ప్రాంతాలకు తరలకుండ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నానోయూరియా వాడకంపైరైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహి ంచాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఏడిఏ సందీప్ కుమార్,ఎడిలుసౌభాగ్యలక్ష్మి,శంకర్ నాయక్, వెంకటేశం పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

జోరుమీదున్న కాంగ్రెస్..ఉనికి కోసం బిఆర్ఎస్

పార్టీని మండలంలో ఎవరుగాడిలో పెడతారో తెలియని అయోమయం

పార్టీలో కొనసాగాలా?పార్టీ మారాలా? అనే సందిగ్ధంలో క్యాడర్

కొడంగల్,అగష్టు 28ప్రభాతవార్త

బీఆర్ఎస్ పార్టీ కొడంగల్ మండలంలో సైలెంట్ అయింది.కేవలం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పర్యటనలో హడావిడి ఉన్నప్పుడే పార్టీ కార్యక్రమాలు,పార్టీ నేత పిలుపు ఇస్తేనే మీడియా సమావేశాలు.మండల ప్రజల సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు లేదంటే గప్ చుప్ సోడాబుడ్డి అన్నట్టు మండలంలో బీఆర్ఎస్ పార్టీ తీరుకు అద్దం పడుతుంది.సొంత పార్టీ కార్యకర్తలే చర్చించుకుంటున్నారనే వినికిడి.మరోపక్క బీజేపీ పార్టీ పరిస్థితి మరీ ధారుణంగా తయారైంది.ఇక్కడ ఆ పార్టీ కార్యకర్తలు ఉన్నా పార్టీని నడిపించే నాయకుడు కరువైయ్యాడు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో పాటు ఇక్కడి నుంచి ప్రాతినిత్యం వహిస్తున్న ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి కావడంతో కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దూకుడు ప్రదర్శిస్తుండడంతో పాటు ఈ సారి ఎలాగైనా ఏకపక్షంగా ఎన్నికల్లో ఫలితాలు రాబట్టుకోవాలని ప్రయత్నాలు చేస్తుంటే ప్రతిపక్ష బీఆర్ఎస్,బీజేపీ పార్టీల పరిస్థితి అద్వాన్నంగా మారిందని చెప్పవచ్చు.బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం నెలకొంది.ఇదివరకు యాక్టివ్‌గా ఉన్న బీఆర్ఎస్ నాయకులు గత పార్లమెంట్ ఎన్నికలకు ముందే ఆ పార్టీని వీడి అధికార కాంగ్రేస్‌లో చేరడంతో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టుగా మారింది.ఉన్న కొద్ది మంది నాయకులు సైతం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో ఆపార్టీ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని చెప్పవచ్చు.త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అప్పుడప్పుడు చుట్టపుచూపుగా వస్తు కార్యకర్తల పుట్టినరోజు వేడుకలు,శుభకార్యాల్లో పాల్గొనడం తప్ప ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఏమాత్రం గళం విప్పకపోవడం ప్రతిపక్ష పాత్ర పోషించలేక పోవడంపై పార్టీ శ్రేణుల్లో గుబులు రేపుతుంది.ఇటీవలే కురుసిన భారీ వర్షాలతో జరిగిన పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన దాఖలాలు లేకపోడం మరోపక్కా రైతులకు యురియా కొరతపై ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టకపోవడంపై పార్టీ కార్యకర్తలను నిరాశకు గురిచేస్తుంది.ఈ క్రమంలో ప్రతిపక్ష నేతలు కంటికి కనపడకుండా తమకొచ్చిన తగువు ఎందుకులే అన్నచందంగా సొంత పనుల్లో బీజీ అయ్యారని తెలుస్తుంది.

నెలకు ఒకటి రెండు లేవు ః

అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి పేరిట ప్రతినిత్యం కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే అధికారం కోల్పోయాక ప్రతిపక్ష హోదాలో ప్రజలతో మమేకం అయ్యే కార్యక్రమాలు మాత్రం చేపట్టడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పార్టీ శ్రేణులకు రాష్ట్రస్థాయి నేతన నుంచి ఎలాంటి కార్యక్రమాలు ఇవ్వకపోవడంతో గ్రామస్థాయి కార్యకర్తలు అయోమయంతో మౌనం పాటిస్తున్నట్లు తెలుస్తుంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కాంగ్రేస్ పార్టీ పావులు కదుపుతుంది.అందులో భాగంగానే గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలతో దూకుడు ప్రదర్శిసుండగా బీఆర్ఎస్ పార్టీ చతికిలపడుతుందని చెప్పవచ్చు.

గంజాయి అమ్ముతున్న ఇద్దరు నిందితుల రిమాండ్

తూంకుంట,దేవరయాంజాల్, కొంపల్లి ప్రాంతాల్లో విక్రయాలు

శామీర్‌పేట, ఆగస్టు 28, ప్రభాతవార్త

గంజాయిని అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. గురువారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని దొంగలమైసమ్మ చౌరస్తా వద్ద ఒకరు గంజాయి తాగే వ్యక్తిని గుర్తించి విచారించగ ఒడిస్సా రాష్ట్రానికి చెందిన మల్కాన్‌గిరికి చెందిన ఇద్దరు వ్యక్తులు కొంపల్లి ఏరియాలో సెంట్రింగ్ పనిచేస్తూ జీవనం గడుపుతున్నట్లు, ఆ పనిమీద వచ్చే డబ్బులు సరిపోవటం లేదని ఒడిస్సా మల్కాన్‌గిరి నుంచి ఇద్దరు ఎక్కువ డబ్బులను సంపాదించవచ్చని భావించి ఒడిస్సా నుంచి గంజాయి తీసుకవచ్చి తక్కువ ధరకు అమ్ముతున్నట్లు తెలిపారు. తూంకుంట పరిసర ప్రాంతంలో, దొంగలమైసమ్మ వద్ద, దేవరయాంజాల్, కొంపల్లి ప్రాంతాల్లోనూ గంజాయిని అమ్ముతున్నట్లు వారు పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. ఇద్దరు వ్యక్తులు గంజాయిని అమ్ముటానికి తీసుకవెళ్తున్నట్లు అందిన సమాచారంతో ఇద్దరి పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ముందస్తు సమాచారంతో ఎస్ఐ సోమిరెడ్డి,సిబ్బంది, క్లూస్‌టీమ్‌లు స్పందించి విచారించి వారిని పట్టుకున్నట్లు తెలిపారు. రెండు కిలోల గంజాయిని తెచ్చి చిన్న చిన్న ప్యాకెట్లలో పెట్టి వారు అమ్ముతున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి అమ్ముతున్న ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దొంగలమైసమ్మ చౌరస్తా వద్ద గంజాయి అమ్ముతున్న ఇద్దరి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసుల దృశ్యం

శారీరక,మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28, ప్రభాతవార్త: ఉద్యోగులకు శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడుతాయని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో క్రీడాపోటీలను అధికారులకు, సిబ్బందికి నిర్వహించారు. శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని (మేజర్ ధ్యాన్ చంద్ హాకీ లెజెండ్ జయంతిని) పురస్కరించుకుని ముందుగానే గురువారం ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా క్యారంబోర్డు ఆట ఆడి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఉద్యోగులకు వాలీబాల్, రన్నింగ్, చెస్, టగ్‌ఆఫ్‌వార్, క్రికెట్, మ్యూజికల్‌చైర్, క్యారంబోర్డు, వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. జిల్లా యూత్ అడ్వాన్స్‌మెంట్ స్పోర్ట్సువారు నిర్వహించారు. ఉద్యోగంలో కూడ క్రీడా స్ఫూర్తిని పాటిస్తే మరింత మెరుగైన సేవలు అందించగలుగుతారని జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా అన్నారు. ఆ తరువాత క్రీడాపోటీల్లో పాల్గొని విజేతలకు నిలిచిన వారికి ఆమె బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ రాంమోహన్, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, స్పోర్టు అధికారి గోపాల్‌రావు, పలువురు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు

తాండూరు,ఆగస్టు28,ప్రభాతవార్త: తాండూరులో వినాయక చవితి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఆట్టహాసంగా ప్రారంభమయ్యాయి. బుధవారం తాండూరు పట్టణంలోని వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన మండపాలలో మహ గణపయ్య కొలువుదీరాడు. మండపాల నిర్వాహకులు, వినాయక ఉత్సవ సమితి సభ్యులు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఏకదంత వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. మండపాలవద్ద భక్తి గీతాలను పెట్టుకుని వినాయక చవితి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. పట్టణంలోని వినాయకచౌక్, నగరేశ్వరటేంపుల్, గాంధీచౌక్, భద్రేశ్వరచౌక్, పాతతాండూరు, బస్వణ్ణకట్ట, గాంధీనగర్ తదితర ప్రాంతాలలో భారీ ఏర్పాట్లతో వినాయకులను ప్రతిష్టించార. . అనంతరం సీతారాంపేట్, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో కొలువుదీరిన గణపయ్యలకు కూడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిదంగా స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి పట్టణంలోని నెహ్రూగంజ్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద తొలి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులతో కలిసి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

-సిఎండి ముషరఫ్ ఫరూకీ

బస్తీ బాటలో పాల్గొన్న తెలంగాణ సదరన్ డిస్కం సిఎండీ ముషరఫ్ ఫరూకీ

హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త: తెలంగాణ సదరన్ డిస్కం సిఎండీ ముషరఫ్ ఫరూకీ బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా వైట్‌ఫీల్డ్ సెక్షన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ వడ్డెర బస్తీని సందర్శించారు. స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి విద్యుత్ సంబంధిత సమస్యలను ఆరాతీశారు. విద్యుత్ ప్రమాదాల నివారణకుగాను అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారికి మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు సీఎండీ తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం వహించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వర్షాకాలంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ నర్సింలు, సిఇ పాండ్యా నాయక్, ఎస్ఇ చంద్ర శేఖర్, డిఇ శ్యాంకుమార్, ఎడిఇ కమలాకర్, ఏఈ కిషోర్ పాల్గొన్నారు.

శ్రీనివాస్ నగర్ కాలనీ పార్కును సందర్శించిన కమిషనర్

అధికారులతో కలిసి పర్యటిస్తున్న కమిషనర్

నిజాంపేట్, ఆగస్టు 28, ప్రభాతవార్త నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ గురువారం శ్రీనివాస్ నగర్ కాలనీ పార్కును సందర్శించారు. వాకింగ్ ట్రాక్, లైటింగ్ కోసం 50 లక్షల రూపాయలు సాంక్షన్ చేయించడం జరిగిందన్నారు. వచ్చే నెలలో పనులు ప్రారంభం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వసంత, డివిజన్ ఇంచార్జ్ అఖిల్, బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ మీడియా కన్వీనర్ సుమన్ రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అడిషనల్ కలెక్టర్‌ని కలిసిన కొలన్ హన్మంత్ రెడ్డి

అడిషనల్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేస్తున్న కొలన్ హన్మంత్ రెడ్డి

నిజాంపేట్, ఆగస్టు 28, ప్రభాతవార్త నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్‌ని కలిసారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 20, 21, 22, 23 డివిజన్లలో శ్రీ సాయి నగర్, దేవేందర్ నగర్, ఆదిత్య కాలనీ, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్, రామకృష్ణ ఎంక్లేవ్, వాసవి లేఔట్, ప్రశాంతి గోల్డెన్ హిల్స్ స్మశాన వాటిక కొరకు అలాగే పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి అతిత్వరలో వారి సమస్యని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ నాయకులు, సీనియర్ నాయకులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ స్తంబానికి ఢీకొని యువకుడు మృతి

జీడిమెట్ల, ఆగస్టు 28, ప్రభాతవార్త కరెంట్ పోలుకు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొర్లి సాయికుమార్ (22) ఓ ప్రైవేట్ కంపెనీలో సీఎన్సీ ఆపరేటర్‌గా పనిచేస్తూ, అక్కడే రూంలో నివాసం ఉంటున్నాడు. కాగా బుధవారం రాత్రి సుమారు 11 గంటలకు గణేష్‌లను చూడడానికి వెళుతున్నానని తనతోపాటు రూమ్‌లో ఉన్న వారితో చెప్పి బైక్ టీజి08 4996 ఎన్ఎస్ 160 పల్సర్‌పై బయలుదేరాడు. కాగా గురువారం ఉదయం 7:18 గంటలకు జీడిమెట్ల డిపో దగ్గర, పల్లవి పార్క్ క్రాస్ రోడ్ దగ్గర పోలుకు ఢీ కొట్టగా, నుదిటికి బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

ప్రమాదవశాత్తు దీపం కిందపడి చెలరేగిన మంటలు..

-సర్టిఫికెట్స్, వస్తువులు బూడిదపాలు

నిజాంపేట్, ఆగస్టు 28, ప్రభాతవార్త గణపతి పూజా దీపం కిందపడి మంటలు చెలరేగిన సంఘటన నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలోని ఓ ఇంట్లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం నిజాంపేట్ కార్పొరేషన్ లోని రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 60 డోర్ నెంబర్ 2 లో సిరిగిరి రాజు, సిరిగిరి జోష్నా గత పదేళ్లుగా నివాసం ఉంటున్నారు. బుధవారం వినాయక చవితిని పురస్కరించుకొని తమ ఇంట్లో గణపతిని ప్రతిష్టించి పూజలు అనంతరం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. కాగా వినాయక పూజలో వినియోగించిన దీపం ప్రమాదవశాత్తు కిందపడి మంటలు చెలరేగి ఇంట్లోని వస్తువులంతా కాలి బూడిద అయ్యాయి. పక్కింటి వాళ్లు గమనించి మీ ఇంట్లో పొగలు వస్తున్నాయని రాజు, జోష్ణ దంపతులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో వచ్చి చూడగా ఇల్లంతా కాలుతూ కనిపించింది. చుట్టు పక్కల వారు నీళ్లతో మంటలు ఆర్పి పరిశీలించగా మంటల్లో కేజీ నుండి పీజీ వరకు చదివిన సర్టిఫికెట్స్, నగదు కాలి బూడిద అయ్యాయి. అలాగే తమ ఇంట్లో ఏడు తులాల బంగారం ఉన్నదని, అదికూడా ప్రస్తుతం కనిపించడం లేదని ఆ దంపతులు తెలిపారు

గణనాధులకు ఉచిత లడ్డూల పంపిణీ

మెహిదీపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కార్వాన్ నియోజకవర్గంలోని గణనాధులకు బిజెపి గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు గంజి రఘునాథ్ ఆధ్వర్యంలో లడ్డూలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా కార్వాన్ నియోజకవర్గంలోని గణనాధులకు ఉచితంగా లడ్డూలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భక్తిశ్రద్ధలతో 1000 కిలోల మిశ్రమంతో ప్రత్యేకంగా తయారుచేసిన లడ్డూలను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ లడ్డూలను కేజీ నుంచి 25 కేజీల వరకు విభిన్న పరిమాణాలతో తయారు చేస్తు న్నామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ భక్తు లందరూ గణేష్ మండపాల వద్ద నీటి వసతిని ఏర్పాటు చేసి శుభ్రం చేసుకున్న తర్వాతనే గణనాధునికి పూజలు చేయడంతో పాటు నవరాత్రులపాటు భక్తులు మెడలు కాషాయ కండువాను ధరించాలని కోరారు.

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బాల వీర్ భక్త సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద జరిగిన వినాయక ప్రతిమకు టిపిసిసి లింగ్విస్టిక్ మైనార్టీసెల్ యూత్‌లైన్స్ మురళీమోహన్ సింగ్ ప్రత్యేక పూజలు చేశారు.

రాష్ట్ర కురుమ సంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోకురుమ సంఘం రాష్ట్ర నాయకులు కట్టమల్లేశం కురుమ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు.

బోయిన్‌పల్లి పీఎస్ సమీపంలోని వినాయక మండపంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్, ఏసిపి గోపాల క్రిష్ణమూర్తి, సిఐ తిరుపతి రాజు తదితరులు

బోయిన్‌పల్లిలో పూజలు చేస్తున్న కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్ తదితరులు

గాయిత్రినగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు.

గణేష్ పూజలో పాల్గొన్న న్యాయవాదులు

గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

గణపతి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్



ఎస్సీరోడ్డు శ్రీవీరహనుమాన్ ఆలయంలో గణనాధుడు.

కాచిగూడ చెప్పల్‌బజార్‌లో గణేష్ మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో అడిషనల్ డిసిపి నర్సయ్య, కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్

అంబర్‌పేటలో భారీ వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న వి.హనుమంతరావు, చిత్రంలో శంభుల శ్రీకాంత్‌గౌడ్ దంపతులు



ఖానాపూర్ గ్రామంలో ప్రతిష్టించిన వినాయకుడికి పూజలు చేస్తున్న గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.మల్లేష్ ముదిరాజ్ తదితరుల దృశ్యం

లెజెండ్ ఫైమ్స్ గేటెడ్ కమ్యూనిటీలో గణపయ్యకు పూజలు చేస్తున్న అధ్యక్షులు పి.చంద్రశేకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి అలివేలు మంగ తదితరులు.

మణికొండలో ఏర్పాటు చేసిన లంబోదరుడి పూజల్లో పాల్గొన్న నాయకులు సాయిరెడ్డి, శ్రీరాములు, కుమార్ తదితరుల దృశ్యం.



ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, చిత్రంలో ఆలయం చైర్మన్ మారిశెట్టి నర్సింగరావు తదితరులు

వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు

వాడవాడలా వైభవంగా పూజలందుకుంటున్న వినాయకుడు

బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి : టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త: విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను బిజెపి అడ్డుకుంటుందని టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బిజెపికి దమ్ముంటే వెంటనే పార్లమెంటు సమావేశాలు నిర్వహించి బీసీ బిల్లును ఆమోదించాలని, అందుకు ఇండియా కూటమి పూర్తి మద్దతిస్తుందని ఆయన స్పష్టం చేశారు. వినాయక చవితి సందర్భంగా గాంధీభవన్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శిలు నాగభూషణం. కొమరయ్య, ఉపాధ్యక్షుడు సురేష్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, శ్రీనివాస్‌గౌడులు గురువారం మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లని బిజెపి తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు.నెల రోజులపాటు పార్లమెంటు సమావేశాలు జరిగితే రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు జి కిషన్‌రెడ్డి, బండి సంజయ్, మిగతా బీజేపీ ఎంపీలు ప్రధానిని కలిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశాల్ని ఎందుకు ప్రస్తావించలేదని ఆయన ప్రశ్నించారు. బిజెపి నేతలకు బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడానికి బిజెపి రకరకాల కుట్రలు చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద ఉందని వెంటనే ఆమోదించి బీసీలకు న్యాయం

పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతున్న పిసిసి నేతలు నాగభూషణం, కొమురయ్య, తొలుపునూరి కృష్ణగౌడ్ తదితరులు

చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపికి బీసీలు సరైన రీతిలో గుణపాఠం చెబుతారని బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బొంద పెడతారని ఆయన హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని విజయమే లక్ష్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రి వేడుకలు ప్రశాంతంగా ముగియడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు మండప నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

టెక్‌మహీంద్రా ఎదుట ఎబివిపి ఆందోళన

దుండిగల్, ఆగస్టు 28 ప్రభాతవార్త : విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడుతుంటే నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న టెక్‌మహీంద్రా యూనివర్సిటి అనుమతులు రద్దు చేయాలని అఖిల భారతీయ విద్యా పరిషత్(ఎబివిపి) నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల ఈగల్ టీమ్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా యూనివర్సిటిలో మత్తు పదార్థాలు లభించడం, విద్యార్థులకు పాజిటివ్ వచ్చిన నేపథ్యంలో మేడ్చల్ జిల్లా ఎబివిపి సంఘం నాయకులు గురువారం యునివర్సిటి ఎదుట అందోళన చేశారు. ఈసందర్భంగా కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ టెక్‌మహీంద్రా నిర్వాహకులు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులపై ఎలాంటి పర్యవేక్షణ లేకుండా వారి భవిష్యత్తును కాలారాస్తున్నట్లు పేర్కొన్నారు. ఘటన జరిగి మూడు రోజులు గడుస్తున్న యూనివర్సిటి విసి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలుగా

ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

మారడం, యూనివర్సిటిలోనే మత్తు పదార్థాలు తీసుకుంటుంటే నిర్వాహకులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జోక్యం చేసుకొని యూనివర్సిటి అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటిల్లో ఈగల్ టీమ్‌లు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తే అనేకంగా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ మోసం

బాధితుడి ఖాతా నుంచి రూ. 33.40 లక్షలు కాజేసిన నేరగాళ్లు

హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త: సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి ఖాతాలు లూటీ చేస్తున్నారు. తాజాగా మానవ అక్రమ రవాణా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నావంటూ నగరానికి చెందిన ఓ వృద్ధుడితో పాటు అతడి భార్యను భయభ్రాంతులకు గురిచేసి వారి ఖాతాలో ఉన్న రూ. 33.40 లక్షలను కాజేశారు. వివరాల్లోకి వెళ్తే.. బోయిన్‌పల్లికి చెందిన వృద్ధుడు(75)కి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి, కర్ణాటక రాష్ట్రానికి చెందిన క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ గౌరవ్ సారథిగా పరిచయం చేసుకున్నాడు. మానవ అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన క్రిమినల్ కేసులో బాధితుడి ఆధార్ కార్డు దుర్వినియోగం చేయబడిందని ఆరోపించారు. అనంతరం వృద్ధుడిపై కేసు నమదైనట్లు సంబంధిత నకిలీ పత్రాలను చూపించారు. జాతీయ రహస్యాల చట్టం, 1923 ప్రకారం కేసు నమోదైనట్లు వివరిస్తూ బాధితుడితో పాటు అతడి భార్యను డిజిటల్ అరెస్ట్ చేశామంటూ భయభ్రాంతులకు గురిచేశారు. విచారణ ప్రక్రియ నిమిత్తం తమ పై అధికారితో మాట్లాడాలని సూచించాడు. అనంతరం ఐపీఎస్ అధికారి దయా నాయక్ పేరుతో మరో వ్యక్తి కాల్ చేసి బాధితుల వివరాలపై ఆరాతీశాడు. అయితే, ఈ కేసులో మీ ప్రమేయం లేకుంటే విచారణకు పూర్తిగా సహకరించాలని, ఇందుకోసం మీ బ్యాంకు ఖాతా తదితర వివరాలను చెప్పాలని హెచ్చరించారు. విచారణలో భాగంగా మొదటగా వృద్ధుడి బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 15 లక్షలు పంపాలని ఒత్తిడి చేశారు. విచారణ పూర్తయిన తర్వాత డబ్బులు తిరిగి చెల్లిస్తామని నమ్మించి వివిధ కారణాలతో మొత్తం రూ. 33.40 లక్షలు కాజేశారు. అనంతరం సైబర్ నేరగాళ్ల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంత మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తెలంగాణ ప్రభుత్వ పుస్తక ముద్రణాలయం సర్వీస్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సిరిగిరి కిరణ్

సిరిగిరి కిరణ్‌ను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఆగష్టు 28 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వ పుస్తక ముద్రణాలయం సర్వీసరీ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సిరిగిరి కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు సిరిగిరి కిరణ్ నియామకాన్ని ధ్రువీకరించారు. ఈ సందర్భంగా సిరిగిరి కిరణ్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబందించిన అన్ని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని సర్వరమే పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సిరిగిరి కిరణ్ లను అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్నాథ రావు,చీఫ్ అడ్వైసర్ కె.విజయ్ కుమార్, తెలంగాణ ప్రభుత్వ పుస్తక ముద్రణాలయం అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్ కుమార్, కోశాధికారి కె.సుబ్బా రెడ్డి, వై. రాజు, కార్యాలయ కార్యదర్శులు పి.పండరి, బి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఎస్.సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో వ్యక్తి ఆత్మహత్య

చిక్కడపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త: ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం మల్కిపురం గ్రామానికి చెందిన పవన్(25) బ్రతకుదెరువు కోసం పొట్టచేతపట్టుకుని హైదరాబాద్ నగరానికి జీవన ఉపాధి కోసం వలస వచ్చాడు. నగరంలోని ఆర్టీసిక్రాస్ రోడ్స్‌లో వింటేజ్ బార్ పక్కన ఉన్న భవనం యాజమాని రాకేశ్ రెడ్డి వద్ద డ్రైవర్‌గా గత సంవత్సరం కాలం నుంచి పనిచేస్తున్నాడు. యజమాని ఉంటున్న భవనం మూడవ అంతస్తులో ఓ గదిలో నివాసం ఉంటున్నాడు. బుధవారం యజమాని డ్రైవర్ పవన్‌కు ఫోన్ చేయగా అతడు ఎంతకూ లిఫ్ట్ చేయలేదు. కాగా భవనం మరమ్మత్తుల పనులు జరుగుతున్న నేపథ్యంలో కార్మికులు పవన్ ఉన్న రూంలో దుర్వాసన వస్తోందని యజమానికి సమాచారం అందించాడు. వెంటనే భవన యజమానులు చిక్కడపల్లి పోలీసులు సమాచారం అందించగా వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తలుపులు బద్దలుకొట్టి చూడగా పవన్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని ఉండడం కనిపించింది. స్థానిక పోలీసులు పూర్తి వివరాలు సేకరించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా పవన్ పెద్ద అన్న నగరంలోని కూకట్‌పల్లిలో నివాసముంటున్న అతడికి స మాచారం అందించారు. కాగా పవన్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.కేసును ఎస్సై మోనిక దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు

దుండిగల్, ఆగస్టు 28 ప్రభాతవార్త: దుండిగల్ పురపాలిక పరిధిలో అనుమతుల్లేకుండా, నిబంధనలు అతిక్రమించి చేపడుతున్న పలు నిర్మాణాలపై గురువారం టౌన్‌ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. 10వ వార్డులో అనుమతుల్లేకుండా చేపడుతున్న షెడ్డు నిర్మాణం, బాలానగర్-నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కన నిబంధనలు అతిక్రమించిన నిర్మాణంలో కూల్చివేతలు చేశారు. ఈసందర్భంగా టిపివో సంజున మాట్లాడుతూ నిబంధనలకు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం

విద్యుత్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్న వామపక్షాల నేతలు

సైఫాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త: విద్యుత్ ఉద్యమ అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వామపక్ష పార్టీల నాయకులు హెచ్చరించారు. విద్యుత్ అమర వీరుల 25వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం బషీర్‌బాగ్ చౌరస్తాలో అమర వీరుల స్థూపం వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్యపద్మ, సహాయ కార్యదర్శి ఇ.టి.నర్సింహ్మా, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, వామ పక్షాల నాయకులు గాదగోని రవి, సి.హెచ్.మురహరి, డిజి నర్సింగ్‌రావు తదతరులు ప్రసంగించారు. తేమర వీరులకు నివాళులు అరిర్పంచిన వారిలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, వామపక్షాల నాయకులు వి.ఎస్.బోస్, ఎస్.ఛాయాదేవి, ఎస్.వీరయ్య, ఝాన్సీ, ఎస్.ఎల్.పద్మ, జ్యోతి, అన్వేష్, గోవర్ధన్, అరుణ పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం ఘాట్స్ పనులను పరిశీలించిన కమిషనర్, సిఐ

కొంపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త నిజాంపేటలోని శ్రీరాములకుంట, పాపయ్య కుంట, బాచుపల్లిలోని పెద్ద చెరువు వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనం ఘాట్స్ పనులను గురువారం కమిషనర్ సాబీర్ అలీ, బాచుపల్లి సిఐ సతీష్ కుమార్ గణేష్ ఉత్సవ సమితితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, క్రమబద్ధీకరణ పనులను వారు సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో గణేశ్ నిమజ్జనం పూర్తి చేయాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి నిజాంపేట్ కార్పొరేషన్ కన్వీనర్ మందపాటి శ్రీధర్ రెడ్డి, స్థానిక నాయకులు నరేంద్ర చౌదరి, బిక్షపతి యాదవ్, సుమన్ రావు, రవి యాదవ్, సచిన్, సంతోష్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి వేడుకలను అధ్యాత్మిక భావనతో జరుపుకోవాలి : డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త: వినాయక నవరాత్రి వేడుకలను భక్తి శ్రద్ధలతో, అధ్యాత్మిక భావనతో జరుపుకోవాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిది,వెంగళరావునగర్‌కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ చెర్మన్ డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి అన్నారు. వినాయక చవితి బుధవారం ఉదయం సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యములో జరిగిన కార్యక్రమములో మట్టి గణపతులు,మొక్కలను ఆయన ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భముగా డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మట్టి విగ్రహాలను నీటి బకెట్ లో నిమజ్జనం చేసి ఆ నీటిని చెట్లకు పోయలని సూచించారు. రేపటి స్వేచ్ఛా వాతావరణాన్ని మన జాగ్రత్తలతో నిర్మిద్దామని, రసాయన పరమైన కాలుష్య భూతాన్ని నిషేధిద్దామని పిలుపునిచ్చారు.అందుకే మట్టి గణపతులతో పాటు చెట్లను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమములో వెంగళరావునగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.రంగారావు, వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ టి.వి.రెడ్డి,ట్రెజరర్ న్య

నిండు కుండలా మారిన చౌటకూరు నాయిని చెరువు

3 దశాబ్దాల తర్వాత నిండుకుండలా నాయిని చెరువు

చౌటకూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త: మూడు దశబ్దాల తర్వాత చౌటకూరులోని నాయినిచెరువు నిండుకుండలా వరదనీటితో నిండుకుపోయింది. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నాయిని చెరువులోకి వరద నీరు చేరుకోవడంతో చెరువు అలుగు పారుతోంది. అలుగు పారుతుండటంతో ప్రజలు, రైతులు వీక్షిస్తూ 36 ఏళ్లయింది ఇలా చెరువు పారి అని చర్చించుకుంటున్నారు. చెరువులో నీటిమట్టం గరష్టానికి చేరుకోవడంతో పొలాల్లోకి వరద నీరు చేరుకోవడంతో పంట నీటి పాలయింది.

మండలంలో భారీ వర్షం

సామ తండాకు పాల క్యాన్‌ను మోసుకుపోతున్న యువకులు

నాగల్‌గిద్ద, ఆగస్టు 28, ప్రభాతవార్త: మండలంలో కురుస్తున్న భారీ వర్షాలతో ఆయాగ్రామాలు తడిసిపోయాయి. మండలపరిధిలోని సకృతండా నుంచి సామతాండకు వెళ్లే రోడ్డుపై అలుగు పారుతుండటంతో ప్రజలు త్వీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. మండలంలోని గౌడ్ జన్వాడ శివారులో మంజీర నిండు కుండలా ఉధృతంగా ప్రవహిస్తోంది. మండల పరిధిలోని ఎసిగి గ్రామంలో చెరవు నిండా నిండి రహదారిపై ప్రవహిస్తుండటంతో ప్రజలు పరేషాన్ అవుతూ ప్రయాణం చేయాల్సి వచ్చింది. మండలంలోని షాపూర్, కారముంగి, ఔదాపూర్ తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసుకుంటున్న పంటలు నీట మునిపోయాయి.

వర్షాలకు కూలిన ఇళ్లు..తెగిన రోడ్లు, చెరువులకు గండ్లు

నీలకంటిపల్లిలో బీటి రోడ్డు తెగిపోయిన దృశ్యం

అల్లాదుర్గం, ఆగస్టు 28, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ఇళ్లు కూలిపోగా బీటిరోడ్లు తెగిపోయాయి. పలు గ్రామాల్లోకి చెరువులకు గండిపడి నీరు పంట పొలాల్లోకి చేరుకోవడంతో రైతులు పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. అల్లాదుర్గం నుంచి 161వ జాతీయ రహదారికి వెళ్లే రోడ్డు మధ్యన బీటిరోడ్డు తెగిపోయింది. అల్లాదుర్గంనుంచి ఇతర గ్రామాలకు వెళ్లేందుకు ప్రజలు పాట్లుపడాల్సి వస్తోంది. అటుగా ప్రయాణాలు చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు. ద్విచక్ర వాహనాలు వరదలో కొట్టుకుపోయాయి. మండలంలోని సీతానగర్ నుంచి జాతీయ రహదారి వరకు మధ్యలో బీటి రోడ్డుపై నుంచి పెద్ద ఎత్తున వరద నీరు పారడంతో మూడురోజులుగా ప్రజల రాకపోకలు స్థంబించిపోయాయి. నీలకంటపల్లి గ్రామం సమీపంలోని బిటిరోడ్డు వరద నీటికి కొట్టుకుపోయింది. వరద ఉధృతి అధికంగా ఉండటంతో గ్రామం నుంచి ఇతర గ్రామాలకు ప్రయాణాలు ఆగిపోయాయి. మండలంలోని ప్రతి గ్రామం వర్షాలకు అల్లాడుతున్నాయి. పలు గ్రామాల్లోని ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అల్లాదుర్గంలో చాలా ఇండ్లు కూలిపోవడంతో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ ప్రతి వాడలలో పర్యటించి ప్రజలకు జాగ్రత్తలు చెబుతున్నారు.

సింగూరు ప్రాజెక్టును సందర్శించిన సిఐ

సింగూరు ప్రాజెక్టును పరిశీలిస్తున్న సిఐ అనిల్‌కుమార్

పుల్‌కల్, ఆగస్టు 28, ప్రభాతవార్త: సింగూరు ప్రాజెక్టును గురువారం జోగిపేట సిఐ అనిల్‌కుమార్ సందర్శించారు. ప్రాజెక్టు 4 గేట్లుఎత్తి దిగవకు వదులుతుండటంతో పర్యాటకులను అనిమతించడంలేదు. ప్రాజెక్టు కుడి, ఎడమవైపున మునిపల్లి, పుల్‌కల్ పోలీసులు ఏర్పాటుచేసిన చెక్ పోస్టులను సిఐ తనిఖీచేశారు. ప్రాజెక్టులో నీటిప్రవాహాన్ని నీటిపారుదల ఏఈ శ్రీకాంత్‌ను అడిగి తెలుసుకున్నారు. సిఐ వెంట పుల్‌కల్ ఎస్ఐ విశ్వజన్ ఉన్నారు.

మల్లన్న దేవాలయంలో వేలం పాట

కొమురవెల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం తలనీలాలు గురువారం ఈవో అన్నపూర్ణ ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఏడాదికి గానూ రూ. 1,01,01,116 వేలంపాటలో పాల్గొని సిద్దిపేట రుద్ర ఎంటర్‌ప్రైజెస్ దక్కించుకున్నట్లు తెలిపారు. ఎల్లమ్మ దేవాలయం వద్ద కొబ్బరికాయలు విక్రయించుకునే లైసెన్స్ కోసం టెండర్ దారులు పాల్గొనకపోవడంతో సదరు వేలం పాటను వాయిదా వేసినట్లు ఈవో వివరించారు. కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ విజయలక్ష్మీ, ఎఈవో బుద్ధి శ్రీనివాస్, ధర్మకర్తలు లింగంపల్లి శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, ఆలయ పర్యవేక్షకులు సురేందర్, శ్రీరాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు నీట మునిగిన పంటలు

హత్నూర, ఆగష్టు 28, ప్రభాతవార్త : భారీ వర్షాలతో హత్నూర మండలంలోని పంటలకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు పేర్కొంటున్నారు. మంజీరానది ఉధృతంగా ప్రవహించడంతో పరివాహక గ్రామాలు హత్నూర, రెడ్డి ఖానాపూర్ నవాపేట, పన్యాల, బడంపేట, లింగాపూర్ తదితర గ్రామాల పరిధిలోని పత్తి పంటలు వరి చేనులు ఇతర పంటలు నీరు చేరి నష్టం జరిగిందని ఆయ గ్రామాల రైతులు పేర్కొంటున్నారు పరివాహక గ్రామాలలోని లోతట్టు ప్రాంతాలలోని పంటలకు నష్టం జరిగిందని, సంబంధిత అధికారులు తమకు న్యాయం చేయాలని పంట నష్టపోయిన గ్రామాల రైతులు అధికారులను కోరుతున్నారు.

నీటి మునిగిన పత్తి చేను

పొంగిన ఊర చెరువు.. రహదారిపైకి చేరిన నీరు

-కబ్జాకు గురైన చెరువు కింద కాలువలు

-అప్రమత్తమైన అధికారులు

రోడ్డుపై చేరిన నీటిని జెసిబితో తొలగిస్తున్న అధికారులు

గజ్వేల్, ఆగస్టు 28 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ఊర చెరువు నిండి పొంగి ప్రధాన రహదారిపై ప్రవహించడంతో భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు కురిసిన భారీ వర్షం కారణంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఊర చెరువు నిండి జలకల సంతరించింది. భారీగా నీరు రావడంతో గ్రామస్తులు చెరువు వద్దకు వెళ్ళి చేపలు పట్టడంతో పాటు ఆనందం వ్యక్తం చేశారు. ఇదిలాఉండగా ఊర చెరువు కింద పట్టణానికి చెందిన ఓ బడా నాయకుడు సుమారు 7 ఎకరాలలో వెంచర్ ఏర్పాటుచేసి చెరువు కింద కాలువలు కబ్జా చేశారు. చెరువు కింద కాలువలు లేక పోవడంతో చెరువు మత్తడి దూకినప్పుడల్లా ఇటు గ్రామంలోకి అటు ప్రధాన రోడ్డు పైకి నీరు రావడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. రోడ్డుపై నుండి నీటిని తరలించేందుకు అధికార యంత్రాంగం అంతా శ్రమించి నీరును తరలించినప్పటికీ రోడ్డుకు కుడిభాగంలో కాలువలు లేక రోడ్డుపైనే నీరు నిలిచిపోయింది. నీరు ఎక్కడికి తరలించాలో తెలియక అధికారులకు తల పట్టుకునే పరిస్థితి నెలకొంది. ప్రజ్ఞాపూర్ శివాలయం రోడ్డులో చెరువు నిండి నీరు రావడంతో అక్కడ ఉన్న ఆసుపత్రికి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడ్డారు. గతంలో చెరువు కింద కాలువలు ఉన్నప్పటికీ వాటిని మూసివేసే సరికి నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో ప్రజ్ఞాపూర్ నుండి గజ్వేల్ వెళ్లే రోడ్డులో డ్రైనేజీ కట్ చేసి నీటిని తరలించడంతో అక్కడఉన్న రైతుల పంటలు నీట మునిగాయి. రహదారిపైకి భారీగా నీరు రావడంతో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, గజ్వేల్ ఏసిపి నర్సింహులు, స్థానిక సిఐ రవి కుమార్, ముత్యంరాజులు నీటిని తరలించేందుకు సిబ్బందితో పనిచేయించారు.

రాష్ట్రంలో భారీ వర్షాలు..మొద్దు నిద్రలో ప్రభుత్వం

బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఆగస్టు 28 (ప్రభాతవార్త): రాష్ట్రంలో భారీ వర్షాలుపడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. గురువారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల అసమర్థ విధానాల వల్ల రైతులకు సకాలంలో యూరియా అందక పోవడం, భారీ వర్షాల వల్ల చెరువులకు గండ్లు పడటం, వరి, పత్తి, మొక్కజొన్న పంటలు పెద్దఎత్తున నష్టపోవడం జరిగిందన్నారు. నరపభుత్వం పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు రూ.25వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు యూరియా దొరకక వర్షంలో సైతం యూరియా కోసం రైతులు భార్య పిల్లలతో లైన్‌లో నిలబడి తడిసి ముద్దవుతున్నారన్నారు. రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రైతులకు యూరియా అందించే విషయంలో, అధిక వర్షాలు పడే విషయంలో ముఖ్యమంత్రి, మంత్రులకు సయోధ్యలేకుండా ఎవరికి నచ్చిన స్టేట్మెంట్‌లు వారు ఇవ్వడంవల్ల ప్రజలు అయోమయానికి గురవుతున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ల ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వరద బాధితులకు, వరదల్లో చిక్కుకున్న వారిని, పంటలు నష్టపోయిన వారిని కలిసి వారికి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, వివిధ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు, వెంకట్‌రెడ్డి, దేవి రవీందర్, ఊడెం కృష్ణారెడ్డి, ఖాజా విరాసత్‌అలీ, యూత్ వింగ్ రాష్ట్ర నాయకుడు జుబేర్‌పాషా, మంగమ్మ రాంచంద్రం, పంగ మల్లేశం, లతా రమేష్‌గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, జిల్లా యువజన అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, మాజీ కౌన్సిలర్లు మర్కంటి వరలక్ష్మి కనకయ్య, బొగ్గుల చందు, నాయకులు నర్సింగరావు, అహ్మద్, యువజన విభాగం అధ్యక్షుడు స్వామిచారి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ అన్నపూర్ణ

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ

గజ్వేల్ టౌన్, ఆగస్టు 28 (ప్రభాతవార్త): వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయని, గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో సరైన వైద్యం చేయడానికి పూర్తిస్థాయిలో వైద్యులు, మందులు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రజలు సకాలంలో ఉపయోగించుకొని ఆరోగ్యమైన జీవితం కొనసాగించుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ అన్నపూర్ణ సూచించారు. గజ్వేల్‌లో ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కువరోజులు జ్వరంతో బాధపడితే వెంటనే జిల్లా ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నిర్లక్ష్యం చేయవద్దని, వెంటనే జిల్లా ఆసుపత్రిలో వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. విషజ్వరాలతో అడ్మిట్ అయిన రోగులు డ్యూటీ డాక్టర్‌ల పట్ల గాని, ఏవైనా ఇతరత్రా ఇబ్బందులు ఉంటే తనను సంప్ర దించాలని, ప్రతి వ్యక్తి వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ రాము, ప్రణతి, జయశ్రీ తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ల జాబితా

-30వ తేదీలోగా అభ్యంతరాలు తెలపాలి

పుల్‌కల్, ఆగస్టు 28, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని 34 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గురువారం పంచాయతీ కార్యదర్శులు వార్డుల వారిగా ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించారు. పంచాయతీలోని ఓటరుకు ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు ఉందో జాబితాలో పేర్కొన్నారు. పుల్‌కల్ మండలంలోని 19 గ్రామ పంచాయితీలు ఉండగా ఆయా పంచాయితీలలో 172 వార్డుకు 172 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో 23340మంది ఓటర్లు (పురుషులు 11291, మహిళలు 12049) ఉన్నారు. చౌటకూరు మండలంలో 15 గ్రామ పంచాయితీలలో 134 వార్డులు, పోలింగ్ కేంద్రాల్లో 17706 మంది ఓటర్లు (పురుషులు 8577, మహిళలు 9128, ఇతరులు ఒకరు) ఉన్నారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వ తేదీలోగా లిఖిత పూర్వకంగా ధరఖాస్తు చేసుకోవాలని పుల్‌కల్, చౌటకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఆనందమేరీ, కె శంకర్, ఎంపిటి వెంకటేశ్వర్‌రెడ్డిలు తెలిపారు.

అమరవీరులకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు

సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 28, ప్రభాతవార్త : విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేపడతామని, రాష్ట్రంలో ఉచిత విద్యుత్ విద్యుత్ పోరాట అమరవీరుల ఫలితమే అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు అన్నారు. గురువారం కిషన్ భవన్‌లో అమరవీరుల 25వ వర్ధంతి ని నిర్వహించారు. విద్యుత్ పోరాట మృతవీరులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ ల చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో చుక్క రాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, కృష్ణ, నాయకులు అశోక్, రాజయ్య, శివ కుమార్, బాలరాజు, ప్రవీణ్, విఠల్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో...

సంగారెడ్డి మున్సిపాలిటీ ఆగస్టు 28, ప్రభాతవార్త : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. గురువారం సంగారెడ్డిలోని జిల్లా కార్యాలయంలో విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. మహబూబ్ ఖాన్, కాశీనాథ్ శంకర్ నరేష్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు

వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న హరికృష్ణ, అత్తు

ప్రజలు ఆందోళన చెందొద్దు

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 28, ప్రభాతవార్త : సిద్దిపేట నియోజకవర్గంలో వరద ప్రభావితానికి గురైన ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అండగాఉంటుందని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. భారీ వర్షాలతో సిద్దిపేటలో జలమయమైన శ్రీనగర్ కాలనీ, బారఇమామ్, కొత్తబస్టాండులో ఆయన పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు)తో కలిసి పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ఆయన వాటర్ క్యాన్లను, ఆహారప్యాకెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరదల వల్ల పట్టణంలో, నియోజకవర్గంలో జరుగుతున్న నష్టం, ప్రజలు పడుతున్న ఇబ్బందులను జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు వరదలతో ఇబ్బందులు పడుతున్నా మున్సిపల్ పాలకవర్గం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లొదన్నారు. పట్టణంలో మ్యాన్‌హోల్స్ పొంగుతుండడంతో పిల్లలు బయటకు రావొద్దన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాల యంలో హెల్ప్ లైన్ నంబరు ఏర్పాటు చేశామని అత్యవసరం ఉంటే వెంటనే 9701221670కు కాల్ చేసి సహాయం పొందాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పూజల గోపికృష్ణ, అర్షద్, వాహబ్, మహిపాల్‌రెడ్డి, ఎర్ర మహేందర్, రాజిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వంశీ, మల్లేశం, రజని తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో కొలువు దీరిన గణనాథుడు

సిద్దిపేట రూరల్/కొమురవెల్లి, ఆగస్టు 28, ప్రభావార్త : జిల్లాలోని ఊరు వాడల్లో నవరాత్రోత్సవాలలో భాగంగా బుధవారం గణనాథుడు కొలువు దీరాడు. వినాయకమండపాలను నిర్వాహకులు రంగు రంగుల విధ్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. వినాయక మండపాలు చూపరులను ఎంతగానో అకట్టుకుంటున్నాయి. నవరాత్రోత్సవాల్లో భాగంగా కొలువు దీరిన గణనాథుడు నిత్యాపూజలందకుంటున్నారు. గణనాథుడికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహిస్తున్నారు. వినాయక మండపాలు భక్తి పాటలు, గీతాలతో దద్దరిల్లుతున్నాయి.

కొమురవెల్లిలో...

మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయంలో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో గణనాథున్ని ప్రతిష్టించారు. దీంతో గణనాథుడు నిత్యపూజలు అందుకుంటున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పాఠశాల విద్యార్థులు, ఏఈవో శ్రీనివాస్, సూపరింటెండెంట్ శ్రీరాములు,సురేందర్, ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్, అర్చకులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఝరాసంగం మండలంలో...

ఝరాసంగం, ఆగస్టు 28, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితిని పురష్కరించుకుని వినాయకులను ప్రతిష్టించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ నవ రాత్రి ఉత్సవాలకు భక్తులు తెలిపారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, ఆలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో విఘ్నేశ్వరుడిని ప్రతిష్టించుకుని పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు చేరుకున్న భక్తులు తీర్థప్రసాదాలు అందచేశారు.

నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో...

సంగారెడ్డి మున్సిపాలిటీ ఆగస్టు 28, ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని మెయిన్ రోడ్డులో నాయీబ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ సభ్యులు, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మీర్జాపూర్‌లో ఇళ్లల్లోకి వరద నీరు

ఆదుకున్న రెవిన్యూ అధికారులు

న్యాల్‌కల్, ఆగస్టు 28, ప్రభాతవార్త: మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామంలో రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇంట్లోకి వరద నీరు చేరుకోవడంతో అవస్థలు పడ్డ వరద బాధితులను రెవిన్యూ అధికారులు ఆదుకున్నారు. గ్రామానికి చెందిన మాలను భీ నివాసం ఉంటున్న ఇంట్లోకి వరదనీరు చేరుకోవడంతో పడరాని పట్లు పడాల్సి వచ్చింది. మాలను బీ కుటుంబ వరదతో అవస్థలు పడ్డట్లు తెలుసుకున్న తహసీల్దార్ ప్రభులు సూచనలమేరకు ఆర్ఐ శ్యామ్‌రావు గ్రామానికి చేరుకుని మాలాను బీ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులను గ్రామంలోని పంచాయితీ కార్యాలయానికి తరలించి(తాత్కాలికంగా నివాసం ఉండేందుకు) భోజనానికి అవసరమైన సామాగ్రి, కొంత నగదును అందచేశారు.

మంజీరా నదిలో మహిళ గల్లంతు

కొల్చారం, ఆగస్టు 28(ప్రభాతవార్త): మంజీరా నదిలో మహిళ గల్లంతైన సంఘటన మంగళవారం సాయంత్రం తుక్కాపూర్ శివారులో జరిగింది. ఎస్ఐ అహ్మద్ మోహియుద్దీన్ కథనం ప్రకారం... తుక్కాపూర్ గ్రామానికి చెందిన టేక్మాల్ ప్రమీల(65) అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో మంగళవారం ఆమె కుమారుడు టేక్మాల్ నరేందర్ సమయానికి టాబ్లెట్స్ వేసుకోవడంలేదని తల్లిని మందలించాడు. ఆ తర్వాత బయటికి వెళ్తున్నానని ఆమె ఇంట్లో చెప్పి వెళ్లింది. సాయంత్రం వరకు రాకపోవడంతో గ్రామంలో, బంధువుల వద్ద కుటుంబ సభ్యులు ఆరా తీశారు. అయినా ఆమె ఆచూకీ దొరకలేదు. బుధవారం ఉదయం తుక్కాపూర్ బ్రిడ్జి వద్ద ఆమెకు సంబంధించిన వస్తువులు దొరికాయి. కుటుంబ సభ్యులు ఆమె మంజీరా నదిలో గల్లంతు అయిందని బుధవారం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మృతురాలి కుమారుడు నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

వర్ష బీభత్సం - జనజీవనం అస్తవ్యస్తం

చిన్నశంకరంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త: బుధవారం తెల్లవారుజాము నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చిన్నశంకరంపేట మండలం మొత్తం అస్తవ్యస్తమైంది. చాలాగ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చిన్నశంకరంపేట,సూరారంలో ఉదయం సమయంలో ట్రాన్స్ఫార్మర్పై పిడుగు పడడంతో సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అలాగే చిన్నశంకరంపేటలోని బీడీ కాలనీలో ఉన్న ట్రాన్స్ఫార్మర్పై పిడుగు పడటంతో పట్టణంలో సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. సూరారం-ధర్పల్లి మార్గంలో నిర్మిస్తున్న వంతెన వద్ద వరద ఉధృతంగా ప్రవహించడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. చందాపూర్-జంగరాయ్, చిన్నశంకరంపేట-మిర్జాపల్లి, గజగట్లపల్లి-మాందాపూర్, రుద్రారం-చందంపేట, చిన్నశంకరంపేట-కామారం, ధర్పల్లి-ఉప్పులింగాపూర్ గ్రామాలలో ఉన్న బ్రిడ్జిలపై నుంచి వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మడూర్, అంబాజీపేట, గజగట్లపల్లి, కామారం, మాందాపూర్, రుద్రారం, శాలిపేట ఆయా గ్రామాలలోని చెరువులు, కుంటలు మత్తడి దూకుతున్నాయి. శాలిపేటలోని నల్లచెరువుకు బుంగపడడంతో అధికారులు ఆ బుంగను పూడ్చి వేయించారు. చందాపూర్‌లో నివాస గృహాలు కూలిపోయిన వారిని గ్రామ పంచాయతీకి తరలించి వారికి పునరావాసం కల్పించినట్లు ఎంపీడీవో దామోదర్ తెలిపారు. ఖాజాపూర్ గ్రామంలో మహమ్మద్ అలీమ్ ఇల్లు వర్షానికి కూలిపోయింది. మాందాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీ లోతట్టు ప్రాంత ప్రజలను గ్రామపంచాయతీకి తరలించారు. సూరారంలో ఒక నివాస గృహం కూలిపోయింది.

చందాపూర్‌లో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఎంపీడీవో

మెదక్‌వెళ్లేరహదారులు వంతెనపైనుండి ప్రవహిస్తున్న వరద

రుద్రారం,చందంపేట రహదారులు వంతెన పైనుండి పారుతున్న వర్షపు నీరు

అంబాజీపేట శివారులో నీట మునిగిన పంట పొలాలు

రుద్రారం శివారులో చెరువును తలపిస్తున్న పంట పొలాలు

మండలంలో ఓటర్ల జాబితా ప్రదర్శన

మనూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త:

ముసాయిదా ఓటరు జాబితాను మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని ఆయాగ్రామాల్లోని పంచాయితీ కార్యాలయాల్లో పంచాయితీ కార్యదర్శులు గురువారం ప్రదర్శించారు. ఓటరు జాబితాలో ఏవైన అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వ తేది లోపు సరి చేసువచ్చన్నారు. సెప్టెంబరు 2న ఓటర్ తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు.

వార్డుల వారీగా ఓటర్ల జాబితా

కంది, ఆగస్టు 28, ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామాల్లోని 212 వార్డులకు సంబంధించి ముసాయిదా ఓటరు జాబితాను పంచాయతీ కార్యదర్శులు గురువారం పంచాయితీ కార్యాలయాల్లో, మండలపరిషత్ కార్యాలయంలో ప్రదర్శించారు. మండలంలో 37823మంది ఓటర్లు ఉండగా, పురుషులు 18616 మంది, మహిళలు 19181, ఇతరులు 26మంది ఉన్నారు. ప్రదర్శించిన ఓటరుజాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వ తారీకు వరకు లిఖితపూర్వకంగా పేర్కొనవచ్చన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-తహసీల్దార్

నాగల్‌గిద్ద, ఆగస్టు 28, ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామాల్లో కురుస్తున్న భారీ వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ శివకృష్ణ సూచించారు. గ్రామాల శివారులోని వాగులు, కుంటలు, చెరువులు పొంగి పొర్లుతున్నాయని, సరదాగా కోసం పొర్లుతున్న వాగుల వద్దకు ప్రజల వెళ్లవద్దన్నారు. అత్యసరం అయితేనే కాని ప్రజలు గ్రామం దాటవద్దన్నారు. అత్యవసరం అయితే ప్రజలు 100కు ఫోన్ చేయాలన్నారు. సమస్యలు ఎదురైతే 7093086087కు కాల్ చేయాలని మండల ప్రజలకు తహసీల్దార్ శివకృష్ణ సూచించారు.

ఓటర్‌జాబితాలో అభ్యంతరాలుంటే ఈ నెల 30లోగా దరఖాస్తు చేయాలి

జోగిపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:

ఈ నెల 30లోగా ఓటర్ల జాబితాలో సవరణలకు లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని అందోలు ఎంపిడివో రాజేష్ ఒక ప్రకటనలో కోరారు. గురువారం రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాలమేరకు ముసాయిదా ఓటర్ల జాబితాను గ్రామాల్లో ప్రచురించినట్లు ఆయన తెలిపారు. ఇందులో ఓట్లకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటే, వాటిని గ్రామ కార్యదర్శికి లేదా మండల పరిషత్ కార్యాలయంలో వ్రాత పూర్వకంగా దరఖాస్తు చేయాలన్నారు.

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి..

-జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానందంగౌడ్

విలేకరులతో మాట్లాడుతున్న అధికారులు

చిలిపిచెడ్, ఆగస్టు 28, ప్రభాతవార్త:

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానందం గౌడ్ అన్నారు. గురువారం తాహాసిల్దార్ కార్యాలయంలో పత్రిక సమావేశాన్ని నిర్వహించి ఆయన మాట్లాడుతూ.. వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని, పాక్షికంగా ఇళ్లు కూలినట్లయితే వెంటనే పంచాయతీ కార్యదర్శికిగాని, తహసీల్దార్‌కు గాని సమాచారమీయాలన్నారు. మండలంలో చిట్కుల్, ఫైజాబాద్, చండూర్ గ్రామాలలో పాక్షికంగా ఇళ్లుకూలినవారిని గ్రామపంచాయతీ కార్యాలయానికి తరలించమని, చండూరులో దూదేకుల షాహిన్‌బేగం, ఫైజాబాద్‌లో కమ్మరి రాములు ఇళ్లు పాక్షికంగా వర్షానికి కూలిపోయాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సహదేవ్, ఎంపిడివో ప్రశాంత్, ఎస్సై నర్సింలు, ఇన్చార్జి ఎంపిఓ తిరుపతి పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కొండాపూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్.దశరథ్ అన్నారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో నష్టపోతున్న, రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గురువారం మండల కేంద్రమైన కొండాపూర్‌లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్.దశరథ్ మాట్లాడుతూ భారీవర్షానికి వరదలతో పంట నష్టం జరిగిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. వర్షాకాల సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. జిల్లాలో సదాశివపేట నుండి అనంత సాగర్, మారెపల్లి, గంగారం, సైదాపూర్ రోడ్‌లు పూర్తిగా దెబ్బతిన్నాయని, మండలంలో చాలా రోడ్లు పూర్తిగా పాడై ప్రజలు నడవడానికి వీలు లేకుండా అయ్యాయి. రోడ్డులకు వెంటనే మారమ్మతులు చేయాలన్నారు. వరి, పత్తి, మొక్క జొన్న, కూరగాయలు, తదితర పంటలకు జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి సరైన పరిహారం ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా

-ఎంపిడివో సత్తయ్య

కొండాపూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018లోని సెక్షన్11(4)లో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం, అర్హత తేదీ 01.07.2025 గ్రామ పంచాయతీల ఎలక్టోరల్ రోల్స్ తయారీ, ప్రచురణ గ్రామ పంచాయతీల ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితాల తయారీ, గ్రామ పంచాయతీ, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు.

భారీవర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-తహసీల్దార్ భాస్కర్

కాకివాగును పరిశీలిస్తున్న తహసీల్దార్ భాస్కర్, ఎస్సై దుర్గారెడ్డి

కంగ్టి, ఆగస్టు 28, ప్రభాతవార్త:

కంగ్టి మండలంలో గత మూడురోజులుగా కురుస్తున్న భారీవర్షానికి గురువారం జంగి కె, అలాగే జంగి బికు తహసీల్దార్ భాస్కర్‌తోపాటు స్థానిక ఎస్సై దుర్గారెడ్డి వాగునుపరిశీలించారు. కాకివాగు ఉధృతి ఎక్కువగా ఉండడంతో స్థానిక ప్రజలు, వాగు దాటడానికి ప్రయత్నం చేయరాదని అత్యవసర పరిస్థితులో మాత్రమే బయటకురావాలని, ప్రజలకు సూచనలు చేసారు. అదేవిధంగా గ్రామాలలో పశువుల కాపరులు వాగులు దాటి వెళ్లరాదని, అవసరం వున్నచో స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి రిస్కు టీంని కూడా నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకున్నారని, ప్రజలు కచ్చితంగా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జంగి గ్రామస్థులు అలాగే రెవిన్యూ, పోలీస్‌శాఖ సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో రెడ్ అలర్ట్

నారింజ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

చెరువును పరిశీలిస్తున్న ఎస్పీ పరితోష్ పంకజ్

రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వాగు దృశ్యం

కురుస్తున్నగదిలో పనులుచేసుకుంటున్న అధికారులు

ప్రభుత్వపాఠశాల ప్రహరీగోడకూలి రోడ్డుమీదకొస్తున్న వరదనీరు

కూలిన ఇల్లు దృశ్యం

కూలిన ఇళ్లను పరిశీలిస్తున్న అధికారులు

తెగిన మట్టిరోడ్డు దృశ్యం

ప్రజలు పరేషాన్ కాకుండా చూడాలి
-ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:

కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు పరేషాన్ కాకుండా చూసుకోవాల్సిన అవసరం అధికారులపై ఉందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. గురువారం కొత్తూరు శివారులోని నారింజ ప్రాజెక్టును ఎమ్మెల్యే పార్టీ నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. నీటి ఉధృతిని ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. విద్యుత్‌స్తంభాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివాసం ఉండకూడదన్నారు. ప్రమాదకరంగా మారిన వాగులు, వంకలు దాటకూడదన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్, ఝరాసంగం మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, పాక్స్ ఐర్మన్ మచ్చేందర్, నాయకులు నామ రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు మోహియోద్దిన్, మండల బిసి సెల్ అధ్యక్షులు అమిత్‌కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరురాథోడ్, మాజీ సర్పంచ్‌లు కరణ్‌రాజ్, జగదీష్, శంకర్, కొత్తూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, నాయకులు శ్రీకాంత్, అరుణ్, పాప్‌నాథ్, భీమ్‌రావురాథోడ్, నవీన్‌తేజ, శశివర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్వి నాయకులు ఫయాజ్, యేసు, అతీఫ్, రౌఫ్, రాజు, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

-అత్యవసరమైతేనే ప్రయాణాలు చేయండి
-చెరువులను పరిశీలించిన జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్

సంగారెడ్డి టౌన్, ఆగస్టు 28, ప్రభాతవార్త:

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లాను రెడ్ అలర్ట్‌గా ప్రకటించామని, అత్యవసరమైతేనే కాని ప్రజలు ప్రయాణాలు చేయకూడదని జిల్లా ఎస్పి పరితోష్ పంజక్ సూచించారు. గురువారం జిల్లా ఎస్పి సంగారెడ్డిలోని మహబూబ్‌సాగర్ చెరువును, హాస్టర్‌గడ్డ పయోనీర్‌స్కూల్ వేణుకళా గాలాకుంటా, సదాశివపేటలోని ఊబచెరువులను పరిశీలించారు. చెరువులు, కుంటలతో ఏదేని గ్రామంలో ప్రమాదాలు పొంచి ఉన్నాయా అని ఇరిగేషన్ అధికారులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకుండా చూడాలని అధికారులకు సూచించారు. రైతులు తడి చేతులతో బోర్ మోటార్లు ఆన్‌చేయవద్దని సూచించారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, చెట్ల కింద నిల్చోవద్దన్నారు. అత్యవసరమైతే 100కు కాల్ చేయాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఎస్పి వెంట సంగారెడ్డి డిఎస్పి సత్యయ్యగౌడ్, ఆర్‌డిఓ రవీందర్‌రెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్, సదాశివపేట మున్సిపల్ కమిషనర్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

భారీ వర్షాలు-రోడ్డెక్కిన చెరువులు కుంటలు

న్యాల్‌కల్, ఆగస్టు 28, ప్రభాతవార్త:

అల్పపీడన ప్రభావంతో గత రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలం తడిసి ముద్దయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీవర్షాలకు గ్రామాల్లోని చెరువులు, కుంటలు, కాలువలు నిండుకుని పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని మెటల్‌కుంట-బసంత్‌పూర్ రోడ్డులోని చాకరివాగు, రేజింతల్-ఎల్లోయి రోడ్డులోని మామిడివాగు, డప్పూర్-వడ్డికట్ట మైసమ్మచెరువు, చాల్కి-చీకూర్తి రోడ్డులోని చౌటవాగులు ఉధృతంగా ఉరక లేస్తుండటంతో అటుగా ప్రయాణాలను అధికారులు నిలిపివేశారు. వరద ఉధృతి తగ్గాక ప్రయాణించాలని, సాహసించి ప్రమాదాలకు గురికావద్దని ప్రజలకు తహసీల్దార్ ప్రభులు, ఎస్ఐ దోమ సుజిత్‌లు సూచించారు.

కురుస్తున్న మండల పరిషత్...

మనూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన మనూర్‌లోని మండల పరిషత్ కార్యాలయం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కురుస్తోంది. కార్యాలయంలోని గదుల పైకప్పు నుంచి నీరు కారుతున్నా అధికారులు తమ పనులు చేసుకోక తప్పడం లేదు. గదిపైనుంచి వర్షపునీరు టపటపమంటూ కంప్యూటర్లపై, కాగితాలపై పడుతుండటం, కార్యాలయం బయట చలితీవ్రత అధికంగా ఉండటం, కార్యాలయంలోని గదిలో తడిసిననేలపై పనులు చేసుకునేందుకు అధికారులు పడుతున్నపాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. మండలపరిషత్ భవనంనిర్మించి 3దశాబ్దాలు పూర్తవడంతో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీవర్షాలతో ఎప్పుడు ఏప్రమాదం ముంచుకొస్తుందో అని అధికారులు భయం గుప్పిట్లో పనులుచేసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి కురుస్తున్న మండల పరిషత్ కార్యాలయ భవనానికి మరమ్మతులు చేయించాలని అధికారులతో పాటు మండలప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు వినతి చేస్తున్నారు.

కూలిపోయిన ప్రభుత్వ పాఠశాల ప్రహరీగోడ...

అల్లాదుర్గం, ఆగస్టు 28, ప్రభాతవార్త:

తుపాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని ముప్పారం గ్రామం నుంచి అప్పాజీపల్లికి పోయే బిటి రోడ్డు కొట్టుకుపోయింది. రోడ్డు కొట్టుకుపోవడంతోపాటు రోడ్డుకు ఇరువైపుల పెద్ద ఎత్తున వరదనీరు ప్రవహిస్తుండటంతో అటుగా ప్రయాణాలు ఆగిపోయాయి. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పక్కనుంచి వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుండంతో పాఠశాల ప్రహరీగోడ కూలిపోయినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. పాఠశాలవైపు వచ్చే వరద ఉధృతిని వేరేవైపు మళ్లించాలని గ్రామస్థులు అధికారులకు వినతి చేస్తున్నారు. అతి భారీగాకురుస్తున్న వర్షాలను ఎప్పుడూచూడలేదని ప్రజలు చర్చించుకోవడం కానవచ్చింది.

గూడు చెదిరింది.. గుండె పగిలింది...

నారాయణఖేడ్, ఆగస్టు 28 ప్రభాతవార్త:

ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నారాయణఖేడ్ మండల పరిధిలోని పైడిపల్లి గ్రామానికి చెందిన శత్రి సుశీలమ్మ భర్త శరణప్ప ఇల్లు వర్షానికి కూలిపోయింది. అదేవిధంగా కల్హేర్ మండలం ఖానాపూర్ కె గ్రామానికి చెందిన ఉప్పరి లచ్చమ్మ భర్త పోచయ్య ఇల్లుసైతం కూలిపోవడంతో దిక్కుతోచనివిధంగా ఆకుటుంబాలున్నాయి. కూలీపనిచేసుకుని జీవనంసాగించే తమకు ఇల్లునిర్మించుకునే ఆర్థికస్తోమతలేదని అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

కూలిన ఇళ్లను పరిశీలించిన కమిషనర్ జగ్జీవన్...

నారాయణఖేడ్, ఆగస్టు 28, ప్రభాతవార్త:

కమిషనర్ జగ్జీవన్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 6,11,12 వార్డులలో గత రెండురోజులుగా కురుస్తున్న భారీవర్షానికి మున్సిపల్‌సిబ్బంది అప్రమత్తమై శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి ముందస్తుగా ఇంటి యాజమాన్యానికి నోటీస్ ఇచ్చి తొలగించడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో మాజీ చైర్మన్ ఆనంద్‌స్వరూప్ శెట్కార్, మున్సిపల్ మేనేజర్, జక్క వెంకటశివయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు అధికారులు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

తెగిన మట్టి రోడ్డు... రాకపోకలు నిలిపివేత...

చిలిపిచెడ్, ఆగస్ట్ 28, ప్రభాతవార్త:

గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షానికి చిలిపిచెడ్ మండలం ఫైజాబాద్‌నుంచి ఎల్లకుంట తండాకి వెళ్లే మట్టిరోడ్డు కోతకుగురై నీటిప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈవిషయాన్ని తెలుసుకున్న తహసీల్దార్ సహదేవ్, ఎంపిఓ తిరుపతి, కార్యదర్శి అశోక్, ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనం తరం రోడ్డు మరమ్మతు పనులు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భారీవర్షానికి కూలిన ఇల్లు...

చిలిపిచెడ్, ఆగస్ట్ 28, ప్రభాతవార్త:

భారీవర్షానికి చిలిపిచెడ్ మండలం చండూరు గ్రామంలో బ్రాహ్మణపల్లి భారతమ్మ, మాసాయిపల్లి లచ్చమ్మకు చెందిన ఇళ్లు పాక్షికంగా కూలిపోగా, మండల అధికారులు ఆ ఇళ్లను పరిశీలించి, వారు ఇతర ఇళ్లలో, ప్రభుత్వ పాఠశాల అంగన్‌వాడీ కేంద్రాలలో ఉండేవిధంగా చర్యలు చేపట్టారు. ప్రభుత్వపరంగా నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం అందించేందుకు కృషిచేయాలని అధికారులను కోరారు. తహసీల్దార్‌వెంట సహదేవ్, ఎంపిఓ తిరుపతి ఉన్నారు.

శిథిలావస్థకు చేరిన ఇళ్ల కూల్చివేత

శిథాలావస్థకు చేరిన ఇళ్లను కూల్చివేయిస్తున్న మాజీ కౌన్సిలర్

జోగిపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:

గత రెండురోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న భారీవర్షాలతో ఇళ్లు కూలే అవకాశం ఉండటంతో, అలాంటివాటిని గుర్తించి వాటిని కూల్చేస్తున్నారు. జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 13వవార్డులో మాజీ కౌన్సిలర్ రంగనురేష్‌గుప్త ఆధ్వర్యంలో వార్డులో పర్యటించి శిథిలావస్థకు చేరిన రెండు ఇళ్లను గురువారం కూల్చివేయించారు. అలాగే వార్డులో అపరిశుభ్రంగా ఉన్న పలుచోట్ల చెత్తను తొలిగించి మురికిలేకుండా చేయించారు. మున్సిపాలిటీ నుంచి జెసిబిని తెప్పించి ఈపని చేయించారు. పట్టణంలోని రెండోవార్డులో మాజీ కౌన్సిలర్ పిట్ల భాగ్యలక్ష్మీలక్షన్ ఆధ్వర్యంలో శిథిలావస్థకు చేరిన ఇళ్లను గుర్తించి వాటిని కూల్చేందుకు చర్యలు చేపట్టారు. 12వవార్డులో మాజీ కౌన్సిలర్ కొరబోయిన నాగరాజు ఆధ్వర్యంలో వర్షాలవల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు తమపరిసరాలు పరిశుభ్రంగా ఉంచకోవాలని సూచించారు. అలాగే వార్డులో దోమలబెడద నివారణకు దోమలమందు పిచికారి చేయిస్తానని హామీ ఇచ్చారు.

పెద్దచెరువు గండి పూడ్చివేత...

జెసిబితో పెద్దచెరువు గండిపూడుస్తున్న దృశ్యం

కొల్చారం, ఆగస్టు 28, ప్రభాతవార్త:

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొల్చారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామ శివారులోని పెద్ద చెరువుకు ఏర్పడిన గండిని మంజీరా సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, డైరెక్టర్లు, గ్రామ రైతులు, ఇరిగేషన్ ఎఈ సమక్షంలో కట్టకు ఏర్పడిన గందిని డాక్టర్లతో మట్టిని తీసుకువచ్చి గండిని పూడ్చివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు ఉన్నారు.

వినాయకుడిని పూజించిన కార్పొరేటర్

రామచంద్రాపురం, ఆగస్టు 28, ప్రభాతవార్త:

రామచంద్రారెడ్డి నగర్‌లోని తన నివాసంలో రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ విఘ్నేశ్వరుడిని వినాయకచవితిని పురస్కరించుకుని బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ముంపుప్రాంతాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, ఆగస్టు 28, ప్రభాతవార్త:

నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలో గ్రామ చెరువు నుండి వస్తున్న వరద టాకిడికి ముంపుకు గురైన వరి పొలాలను గ్రామస్తులతో కలిసి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ,బురుపల్లి సత్యం, బురుగుపల్లి సాయిలు, వడ్ల బ్రహ్మం, మైకోటి కేసయ్య, ఏసు, ఆవుటి దుర్గమ్మ ,ఆవుటి నరసింహులు, చాకలి గోపాల్, గైని ప్రశాంత్, గైని అశోక్, సంతుగొండ, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులస్ఫూర్తితో యువత పోరాటాలుచేయాలి

-సిపిఎం నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి యన్.రమేష్

నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

నారాయణఖేడ్, ఆగస్టు 28 ప్రభాతవార్త:

సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని నారాయణఖేడ్ సిపిఎం కార్యాలయంలో విద్యుత్ పోరాట అమరవీరుల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈసందర్భంగా నారాయణఖేడ్ సిపిఎం పార్టి కార్యదర్శి యన్.రమేష్ మాట్లాడుతూ ఉమ్మడిరాష్ట్రంలో చంద్రబాబుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మూడునెలలపాటు వీరోచితంగా పోరాటంజరిగిన క్రమంలో శాంతియుతంగా హైదరాబాద్ బషీర్‌బాగ్ ర్యాలీ నిర్వహిస్తున్న వారిపై పోలీసులతో కాల్పులు జరిపించి కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల ప్రాణాలుబలిగొన్న చరిత్ర హీనుడిగా తెలుగుదేశంపార్టీ చంద్రబాబునాయుడు మిగిలిపోయారని అన్నారు. నాటి విద్యుత్‌పోరాటం దేశవ్యాప్తంగా ఎంతో ప్రభావితం కలిగించిందని అన్నారు. ఈపోరాటంలో ప్రాణాలుబలి అయిన అమరవీరులు తెలుగురాష్ట్రాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాంన్సీరాం పార్టీ నాయకులు సంతోష్ రాఘ స్వరాజ్ ప్రభు పాల్గొన్నారు.

రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలి..

-అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

కోతకుగురైన రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, ఆగస్టు 28 ప్రభాతవార్త:

నారాయణఖేడ్ మండలం ర్యాకల్, చల్లగిద్దతండా గ్రామాల మధ్యలోగల రోడ్డు నిన్నటినుండి కురుస్తున్న భారీవర్షాలకు ఎగువప్రాంతం నుండి వచ్చిన వరదనీటికి కోతకుగురై ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది అని తెలిసిన వెంటనే ఆరోడ్డును గౌరవ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోడ్డు నిర్మాణంలో ఫార్మేషన్ దశలో ఉండటం, అధిక వర్షంతో వరదనీటి తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల కోతకు గురైందని తెలిపారు. అప్పుడే ఆర్ఎండ్‌బి ఎస్ఈ, కాంట్రక్టర్‌లతో మాట్లాడుతూ ఈరోడ్డు గుండా రవాణా అధికంగా జరుగుతుందని, కావున యుద్ధ ప్రాతిపదికన కోతకుగురైన ఈరోడ్డును మరమ్మతులు చేయాలని ఆదేశించారు. సమస్య తన దృష్టికి రాగానే అత్యవసరంగా స్పందించి కోతకు గురైన రోడ్డును సందర్శించడమే కాకుండా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపిపి రమేష్‌చౌహాన్, మాజీ మునిసిపల్ వైస్‌చైర్మన్ దారం శంకర్, మాజీ ఎంపిటిసి పండరిరెడ్డి, కాంగ్రెస్‌నాయకులు బాణాపూర్ రాజు, పరశురాం, సురేష్, ఆర్ఎండ్‌బబి ఎఈ శ్రీనివాస్, పంచాయతీకార్యదర్శి ఎండి మిస్కిన్, గ్రామపెద్దలు ఉన్నారు.